# నేడు డిచ్‌పల్లికి కేసీఆర్

- ప్రజాశీర్వాద సభకు రానున్న సీఎం
- ఏర్పాట్లను పరిశీలించిన బాజిరెడ్డి
- గులాబీమయమైన గాంధీనగర్
- రోడ్డుకు ఇరువైపులా భారీ కటౌట్లు, ఫ్లెక్సీల ఏర్పాటు



సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించి కార్యకర్తలకు సూచనలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి



సభాప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కటౌట్, ఫ్లెక్సీలు

డిచ్‌పల్లి, నవంబర్ 15 : డిచ్‌పల్లిలోని గాంధీనగర్ వద్ద నేడు (గురువారం) మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభాస్థలికి సమీప దూరంలోనే సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో భారీగా ఫ్లెక్సీలు, జెండాలను ఏర్పాటు చేయడంతో డిచ్‌పల్లి గులాబీమయమైంది.

ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డితో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో రానున్నారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశామని చెప్పారు. గతంలో సీఎం కేసీఆర్ ఇదే సభావేదిక నుంచి ప్రసంగం చేశారని, అదే సెంటిమెంట్‌తో సభను ఇక్కడే ఏర్పాటుచేశామని తెలిపారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేసుకోవచ్చని, రేషన్‌కార్డుపై సన్న బియ్యం అందజేస్తామని, భూమి లేని వారందరికీ రూ. 5 లక్షల కేసీఆర్ బీమా, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3 వేల పంపిణీ, పెన్షన్ల పెంపు, రూ. 400కే గ్యాస్ సిలిండర్ తదితర వాటిని పొందవచ్చని వివరించారు. నియోజకవర్గంలో డబుల్ రోడ్లు పూర్తయ్యాయని, సెంట్రల్ లైటింగ్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆయన వెంట ఇందల్వాయి ఎంపీపీ రమేశ్‌నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణ, దాసరి లక్ష్మీనర్సయ్య, ఒడ్డెం నర్సయ్య, అమీర్, విండో చైర్మన్ గజవాడ జైపాల్, దండుగుల సాయిలు, నీరడి పద్మారావు, కమ్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలగర శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నల్ల సారిక, బీఆర్ఎస్ నాయకులు

ధర్పల్లి, నవంబర్ 15 : డిచ్‌పల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సీఎం కేసీఆర్ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్వరాష్ట్రాన్ని సాధించి, పదేండ్లలోనే తెలంగాణను దేశంలోనే నంబర్‌గా తీర్చిదిద్దారని అన్నారు. సమావేశంలో ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్దబాల్‌రాజ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మాజిద్, నాయకులు సురేందర్‌గౌడ్, చెలిమెల రంజిత్, భూమేశ్, పోతరాజు, నజీర్, గంగారెడ్డి, కిశోర్‌రెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

డిచ్‌పల్లి, నవంబర్ 15 : స్వయం ఉపాధి శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ ఉమ్మడి రాష్ట్ర డైరెక్టర్ పి. విశ్వనాథరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ఆయన బుధవారం సందర్శించారు. అభ్యర్థులతోకలిసి ప్రార్థనలో పాల్గొని, రిజిస్టర్లను తనిఖీ చేశారు. కేంద్రంలోని శిక్షణ, వసతులను పరిశీలించారు. ఎలక్ట్రీషియన్ బ్యాచ్‌ను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. సెల్‌ఫోన్ రిపేరింగ్‌లో శిక్షణ పొంది ధర్పల్లిలో షాపును ఏర్పాటుచేసుకున్న అరుణ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, కృష్ణ, రంజిత్, నవీన్, రవి, రఘుదీప్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ రూరల్/ ఇందల్వాయి, నవంబర్ 15 : నగర శివారులోని నాల్గో డివిజన్ పరిధిలో ఉన్న పాంగ్రా గ్రామ బీజేపీ కార్యకర్తలు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. నగరంలోని బాజిరెడ్డి నివాసంలో 30 మంది పార్టీలో చేరగా.. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రచారం చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, 4వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ చౌదరి, నాయకులు నర్సింహాచారి, అభిలాష్, కేశాపూర్ సర్పంచ్ మల్లె సుభాష్ పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని మెగ్యానాయక్ తండాకు చెందిన 10 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎంపీపీ రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, సీనియర్ నాయకుడు పాశంకుమార్ పాల్గొన్నారు.

## బాజిరెడ్డికే మా మద్దతు

- పలు సంఘాల తీర్మానం



తీర్మానపత్రాన్నిఅందజేస్తున్న కేశ్‌పల్లి గ్రామ ముదిరాజ్ కులస్తులు

ధర్పల్లి/ జక్రాన్‌పల్లి, నవంబర్ 15 : రూరల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కే తమ మద్దతు ఉంటుందని ధర్పల్లి మండలంలోని దుబ్బాక పద్మశాలీ సంఘ సభ్యులు తెలిపారు. దుబ్బాక గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ పెండ గంగాధర్‌ను కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రతాప్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నూకల రమేశ్, సంఘ సభ్యులు నూకల నర్సయ్య, వినోద్, గోవర్ధన్‌రెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలం కేశ్‌పల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. సుమారు 40 కుటుంబాలు ముదిరాజ్ సంఘం నాయకుడు యాటాకర్ల దేవేశ్ ఆధ్వర్యంలో తీర్మానం చేసి పత్రాన్ని బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో సంతోష్, మొచ్చ గోపాల్, రాజు, మహేశ్, శ్రీను, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పత్రికలో గుండారం విద్యార్థుల కవితలు



విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 15 : కెనడా దేశం కేంద్రంగా వెలువడే అంతర్జాతీయ బాలల మాసపత్రిక 'గడుగ్గాయి'లో నిజామాబాద్ గ్రామీణ మండలంలోని గుండారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల కవితలు ఇటీవల ప్రచురించారని ప్రధానోపాధ్యాయుడు అమర్‌నాథ్ తెలిపారు. గుండారం పాఠశాలలో 9వతరగతి చదువుతున్న లాస్య, కృష్ణవేణి, శృతిరెడ్డి రచించిన 'భరోసా', 'మన ఓటు', 'ఓటు విలువ' అనే కవితలు ఈ అంతర్జాతీయ పత్రికలో ప్రచురించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు తెలుగుభాష, కవిత్వంలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేశ్‌రావును బుధవారం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అహల్య, శ్రీపాద్, గిరిధర్, ఆరోగ్యరాజ్, ప్రణీత, వినోద్‌కుమార్, నాందేవ్, నవీనాకుమారి, పుష్పలత, బాలజయంతి, కవిత, మోనీశ్ పాల్గొన్నారు.

## జాగృతి మండల, గ్రామ కన్వీనర్ల నియామకం



జాగృతి కన్వీనర్లను అభినందిస్తున్న నాయకులు

జక్రాన్‌పల్లి, నవంబర్ 15 : భారత జాగృతి సంస్థాగత నియామకాల్లో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశానుసారం, ప్రధానకార్యదర్శి నవీన్ ఆచారి, జిల్లా అధ్యక్షు డు అవంతిరావు సూచనల మేరకు జక్రాన్‌పల్లి మండల, గ్రామ కన్వీనర్లను బుధవారం ఎన్నుకున్నారు. రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచరణ్, జక్రాన్‌పల్లి మండల కన్వీనర్ శ్రీకాంత్, మండల యూత్ కన్వీనర్ ఆకాశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మునిపల్లి గ్రామ కన్వీనర్‌గా నరేశ్‌కుమార్, కో–కన్వీనర్‌గా కిరణ్, కేశ్‌పల్లి కన్వీనర్‌గా గంగాధర్, మధుకర్ (మాదాపూర్), మధుకర్‌రెడ్డి (అర్గుల్), గంగాధర్ (బ్రాహ్మణ్‌పల్లి), పుప్పాలపల్లి కన్వీనర్‌గా నవీన్, కో–కన్వీనర్‌గా గంగారెడ్డి, అజయ్ (కొలిప్యాక్), లక్ష్మాపూర్ కన్వీనర్‌గా మహేశ్, ఉపకన్వీనర్‌గా సందీప్, సికింద్రాపూర్ కన్వీనర్‌గా రాజు, గణ్యతండా కన్వీనర్‌గా పీర్‌సింగ్, ఉప కన్వీనర్‌గా రాజేశ్‌ను ఎన్నుకున్నారు.

## బాజిరెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం



నల్లవెల్లిలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్

ఇందల్వాయి/ మోపాల్ (ఖలీల్‌వాడి), నవంబర్ 15 : రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందల్వాయి మండలం నల్లవెల్లిలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం చేశారు. ఇందల్వాయిలో సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. అంతకుముందు గంగమ్మ దేవి ఆలయంలో బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలవాలని పూజలు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్, ఎస్సీ సెల్ కన్వీనర్ పాశంకుమార్, సీనియర్ నాయకులు పాశం నర్సింహులు, మొచ్చ గోపాల్, చిన్నముత్తెన్న, నర్సయ్య, గంగాధర్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోపాల్ మండలంలోని కులాస్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు గ్రామంలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీలతో కలిసి ప్రచారం చేశారు. కులాస్‌పూర్ గ్రామ మేరు కులస్తులు బాజిరెడ్డికి మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. తీర్మాన ప్రతిని బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మమతా సాయిరెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు రహీం, బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు మోహన్, నరాల సుధాకర్, మధుసూదన్, భోజారెడ్డి, ఒడ్డెన్న యాదవ్, దర్శనం దేవేందర్, శ్రీహరినాయక్, బాడ్సి లింగం, మొగ్లి, సంజీవ్, చంద్రకాంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.